7) the loan together with interest should be repaid in 8 annual instalments. The P. R. Institutions shall abide by the conditions as the Bank may prescribe in consultation with Government with regard to rate of interest, period of repayment, submission of accounts, etc. from time to time ;

8) the Bank should give its specific consent to finance each scheme ;

9) prior sanction of Government for each scheme and loan should be obtained ;

10) a board of management should be constituted for implementing each scheme.

(c) No Panchayats were granted loans by the Banks under this scheme during the year 1968-69 as the scheme was finalised only by the end of December. 1969.

శ్రీ ఆర్. మహానంద:— ఇప్పుడు వారు కండిషన్సు చెప్పడంలో 35 పర్సెంట్ ఆ పంచాయితీ కంట్రిబ్యూట్ చేయాలి అన్నారు. కంటిబ్యూషన్ 35 పర్సెంట్ అంటే బాక్‌వర్డ్ ఏరియాస్‌లో రావడానికి వీలు ఉండదు. మొత్తం లోన్‌గా ఇవ్వడానికి అవకాశం ఉంటుందా? సెపరేట్‌గా దీనికి మళ్ళీ గవర్నమెంటు పర్మిషన్ ఉంటేగాని అమలు పరప డానికి వీలులేదు అంటున్నామ. ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును కూడా వేసి ఉన్నారు. గవర్నమెంటుకు వచ్చి పోవాలంటే చాలా టైమ్ పడుతుంది. అలా కాకుండా దానిని డిస్ట్రిక్ట్ లెవల్‌లో పైనలైజ్ చేసే ఏర్పాటు చేస్తారా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య,— 35 పర్సెంటు కంట్రిబ్యూషన్ లేకుండా పూర్తిగా ఇవ్వడానికి వీలు లేదు. స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఒప్పుకోలేదు. యీ కండిషన్ అయితేనే మేము ఒప్పుకుంటాము అన్నారు. రెండవది, పూర్తిగా గ్రామ పంచాయితి చేసినట్లయితే బాగా ఉండదు. కన్‌సర్వ్డ్ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు రెకమెండ్ చేస్తే వారి వల్ల గవర్నమెంటుకు వస్తే ఒప్పుకుంటాము.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు):— నేచర్‌స్కీమ్సు ఏమిటి! ప్రొడక్టివ్‌స్కీమ్సా? అన్ ప్రొడక్టివ్ స్కీమ్సా? ఏ టైప్ ఆఫ్ స్కీమ్సుకు లోన్సు ఇస్తారు?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య.— ప్రొడక్టివ్ స్కీమ్సు : Remunerative and productive schemes like fisheries, cocoanut trees plantation, markets and godowns and such things.

శ్రీ పి. హెచ్. వెంగయ్య (మార్కాపూరు):— 9, 10 కండిషన్సు చదివినారు. అవి టేబిల్‌పైన పెట్టించేధానికి ప్రయత్నం చేస్తే పంచాయితీలకు మేము తెలిపి లోన్సు తీసుకొనేదానికి వీలు ఉంటుంది. 68-69 లో ఏ పంచాయితీకి లోన్ ఇవ్వలేదు అని చెప్పి నారు. 69-70 లో ఎన్ని పంచాయితీలకు ఇచ్చినారు, మన రాష్ట్రంలో వివరాలు చెప్ప గలరా.

శ్రీ డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— ఈ కండిషన్సు టేబిల్‌పైన పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు, 68-69 స్కీమ్సు డిసెంబరు 69 లో అప్రూవ్ అయినాయి. తూర్పు గోదావరి జిల్లా నుంచి 10 స్కీములు వచ్చినాయి. మిగతా జిల్లాల నుంచి కూడా వచ్చినాయి. అవి ప్రోసెస్‌లో ఉన్నాయి.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):— మనం ఏ స్కీము తీసుకున్నా అవి అమలు జరగాలనా లేదా? ఇప్పుడు నూటికి నూరు వంతులు లోన్ ఇస్తే తప్ప ఆ స్కీమ్ బైట పడదు. స్కీము బైట పడితే తప్ప రిపేమెంటు జరగదు. 40 వేల రూపాయలు స్కీముఉన్నది అంటే 10 వేలు పంచాయితి అడ్వాన్సు చేయాలి. దానికి ఫండ్స్ ఉండవు. కాబట్టి స్కీము రాదు. అలా కాకుండా రెమ్యూనరేటివ్ స్కీముకే కాబట్టి పూర్తిగా లోన్ ఇచ్చి మళ్ళీ ఇన్‌స్టాల్‌మెంటు బేసిస్‌పైన తీసుకుంటే బాగుంటుంది. అట్లా ఎందుకు ఆలోచన చేయకూడదు?

డా. ఎమ్. ఎన్. లక్ష్మినరసయ్య:— మనం ఇచ్చేదికాదు. బ్యాంక్ యిస్తుంది. బ్యాంక్‌కు మనం గ్యారంటి ఇవ్వాలి. బ్యాంక్‌వారు ఈ కండిషన్ అయితేనే వారు అడ్వాన్స్ చేస్తారు,

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):— 69 డిసెంబరులో ఇది ఫైనలైజ్ అయింది అంటున్నారు. ఇప్పటికి 8 నెలలు ఆయింది. తూర్పు గోదావరి జిల్లాలో 10 స్కీములు వచ్చినాయి అంటున్నారు. మొత్తం రికార్డ్ లేదా? ఎన్ని స్కీమ్స్ వచ్చినాయి. ఇందులో శాటిస్‌ఫాక్టరి రికార్డు ఉంచేనే అన్నారు. అసలు ఎన్ని పంచాయితీలను మన రాష్ట్రంలో శాటిస్‌ఫాక్టరి రికార్డు క్రింద గవర్నమెంటు అంచనా వేసుకున్నది? ఆ విషయం వివరిస్తారా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మినరసయ్య:— తూర్పు గోదావరి జిల్లా నుంచి వచ్చినవి. బెండమూరులంక, కోలంక, పొన్నమాండ, బెల్లంపూడి. నడవపల్లి, కొమ్మనపల్లి, పలివెల, భీమనపల్లి, మోరి, అంతర్వేది, అయినాపురం: అనంతవరం. 12 స్కీములు తూర్పు గోదావరి జిల్లా నుంచి వచ్చినవి.

శ్రీ సి.వి.కె. రావు:—శాటిస్‌ఫాక్టరి రికార్డు ఉన్నటువంటి వారికి ఈ లోన్సు గ్రాంట్ చేస్తాము అంటున్నారు. ఆ పంచాయితీలో దుర్వినియోగం కాకుండా ఉన్నదనా? మెజారిటీ కేసెస్ అవే ఉన్నాయనుకుంటాను.

డా॥ ఎమ్. ఎన్. లక్ష్మినరసయ్య:— ఆ పంచాయితీలకు లోన్ రిపేమెంటు కెపాసిటి ఉండాలి. పాస్ట్‌హిస్టరి దానిది ఎట్లా యున్నది? ఆ పంచాయితీ ఇదివరకు బాగా నడుస్తున్నదా? అటువంటి పంచాయతీలకు ఇస్తారు. డబ్బు లేనటువంటి పంచాయతీలకు ఎట్లా ఇస్తారు?

శ్రీ టి. ఎస్. మూర్తి :— తూర్పు గోదావరిజిల్లానుంచి 10 వచ్చినాయి అంటున్నారు. మిగిలిన జిల్లాలనుంచి ఏవైనా వచ్చినాయా? ఒక జిల్లా నుంచే వచ్చినాయా? ఏ జిల్లా నుంచి ఎన్ని స్కీమ్స్ వచ్చినాయి? 68-69 తరువాత, 69-70 లో ఏమైనా స్కీమ్సు శాంక్షన్ చేశారా?

డా॥ ఎమ్. ఎన్. లక్ష్మినరసయ్య;— ఇంకా ఏమి శాంక్షన్ చేయలేదు, మా దగ్గరకు వచ్చినాయి. అవి పరిశీలనలో ఉన్నాయి. ఖమ్మంజిల్లా నుంచి కూడా వచ్చినాయి. నిజామాబాద్ నుంచి వచ్చినాయి. గుంటూరు నుంచి వచ్చినాయి.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం).— తూర్పు గోదావరిజిల్లా నుంచి వచ్చిన స్కీమ్సు స్పెసిఫిక్‌గా ఏ ఇండస్ట్రీస్ పెట్టడానికి వచ్చినాయి?

Dr. M. N. Lakshminarasaih:— Development of fisheries and planting of cocoanut trees. అవి రెండే వచ్చినాయి. మొత్తం 10 కూడ అవే.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం):— మన రాష్ట్రంలో బాక్‌వర్డు, ఫార్‌వర్డు రీజియన్స్ అని ఉన్నాయి. అలాంటప్పుడు 35 పర్సెంటు యూనిఫారంగా పంచాయతీ బేర్ చేస్తేనే స్కీము శాంక్షన్ చేస్తాము అనడం చాలా అన్యాయంగా ఉన్నది. ప్రాంతీయ పరిస్థితులనుబట్టి డిస్‌పారిటీ చేస్తారా? Collector is the Head of the Panchayati Raj at the district level. కలెక్టరే ఎందుకు ఆ స్కీము శాంక్షన్ చేయకూడదు? ప్రభుత్వానికి ఎందుకు రావాలి?

డా॥ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:—కలెక్టరు రికమెండ్ చేసి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుకు వస్తే హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు చేస్తారు.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం-2).— పంచాయతీలు 35 పర్సెంటు ఇస్తే ప్రభుత్వంవారు కలుగచేసుకొని మిగతా పర్సెంటేజ్ లోను క్రింద ఇప్పిస్తాము అంటున్నారు. పంచాయతీరాజ్ దగ్గర డబ్బు లేక బ్యాంకు నుంచి అప్పులు తీసుకుంటున్నారు. వెనుకబడిన ప్రాంతాలలో ఈ అప్పులు పెట్టి ఏ పని కాకుండా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

డా. యం. ఎన్. లక్ష్మీనరసయ్య:—అటువంటిది ఏమి లేదు. ఆ పంచాయతీలకు రిసోర్సెస్ ఇంక్రీజ్ చేయడానికి అటువంటి స్కీమ్సు ఫార్ములేట్ చేయబడ్డాయి.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట):— మంత్రిగారు సెలవిస్తూ వరంగల్ జిల్లా నుంచి వచ్చినాయి అన్నారు? ఏ ఏ గ్రామాలలో శెలవిస్తారా?

డా. యం. ఎన్. లక్ష్మీనరసయ్య:— జెల్లి అండ్ జామ్ ఫ్యాక్టరీ అక్కడనుంచి వచ్చినట్లు ఉన్నది. గ్రామం పేరు లేదు.

శ్రీ యం. బి. పరాంకుశం (ఉనుకూరు):— బ్యాంకులు ఇతరులకు అప్పులు ఇచ్చేటప్పుడు కంట్రిబ్యూషన్ పద్ధతిలేదు, పంచాయతీలకు అప్పులు ఇచ్చేటప్పుడు ఈ కంట్రిబ్యూషన్ పద్ధతి ఎందుకు ఉండాలి. అది పోగొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

Mr- Sp aker:— That is one of the conditions imposed by the Bank it self

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు);— దీనినంతా చూస్తూవుంటే ఇన్‌ఫ్లుయెన్స్ ఉన్న ఏరియాలోని పంచాయతీలకే ఈ అవకాశం కలుగుతుంది అనిపిస్తుంది, అలా గాకుండా, బాక్‌వర్డ్‌గావుండే ఏరియాసెలో వెంటనే డెవలప్‌కావలసిన ఏరియాస్‌లో, సెష్పల్ ఆఫీసర్సునో, ఇంకే ఆఫీసర్సునో పంపించి, ప్రత్యేకంగా ఇది ఎలిజిబులా. కాదా అనేది చూసి మంజూరు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

డా. యం. ఎన్. లక్ష్మీనరసయ్య:— బాక్‌వర్డ్ డిస్ట్రిక్టు తెలంగాణాలో కూడా వున్నాయి. అక్కడనుంచి కూడా ముందుకు వస్తున్నారు?

శ్రీ పి. సుబ్బయ్య:— మంత్రిగారి సమాధానం వక్రమంగాలేదు. ఇప్పుడు గుంటూరు జిల్లా వున్నది. అటువంటి జిల్లాలు యాజీగా 35 పర్సెంటు అడ్వాన్సు చేయగలవు. మేము చేయలేము. Government in such casesshould give full security to such areas. That is my point, Sir, or else no scheme will fructify in a backward area.

Dr. M. N. Lakshminarasayya:— It is not possible now, Sir.

SANCTION OF BYEPASS ROAD AT ONGOLE

762—

* 1450 — (P) Q — Sarvasri Ch Ramachandra Reddy (Ongole) and G. Venkata Reddy :— Will Hon. the Deputy Chief Minister be pleased to state :

(*a*) whether the byepass road at Ongole on National Highway of Madras is estimated and sanctioned ;

(*b*) whether the land required for it was acquired or not ;

(*c*) when the work will be commenced ;

(*d*) if the land is already acquired whether there is any danger for eneroachments due to delay in commencing the work; and

(*e*) if so the steps taken by the Government in this regard ?

Dr. M. N Lakshmi Narasiah :—

(*a*) Yes, Sir. Estimate for Rs. 19-22 lakhs was recently sanctioned by the Government of India.

(*b*) Required land except 69 cents has already been acquired.

(*c*) The work will be taken up for execution during the current year.

(*d*) No Sir.

(*e*) Does not arise.

శ్రీ జి వెంకటరెడ్డి :— బైపాస్‌రోడ్ శాంక్షన్ అయింది అని చెబుతున్నారు, మంచిదే. ఈ బైపాస్ రోడ్ ఎన్ని సంవత్సరాలలో పూర్తి అవుతుంది? మాకు తెలిసిన ఇన్‌ఫర్‌మేషన్ ఏమిటంటే—యీ బైపాస్ రోడ్‌కు ఎక్వయిర్‌చేసిన లాండ్‌లో కొన్ని హట్స్ వేసుకున్నట్లుగా తెలుస్తున్నది. Whether it is true or not; if it is true what action Government will take ?

డా. యం. యన్. లక్ష్మీనరసయ్య :— నావద్దవున్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం అక్కడ ఎంక్రోచ్‌మెంట్ ఏమి జరగలేదని, ఇది 20 లక్షల స్కీము. బహుశా రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చు.

CONSTRUCTION OP BRIDGES ON BROOKS IN KURNOOL DISTRICT

763—

* 1453 (H)— Q.— Sri G. Thimma Reddy (Put by Sri Ch Vengaiah) :— Will the Hon. Minister fot Panchayati Raj be pleased to state :

(*a*) whether the Government are awre of the fact that eight buses are plying daily on the Zilla Parishad road from Siruvella to Rudravaram in Kurnool District ;

(b) whether the Government are also aware of the fact that as there are three brooks on the said road. communications are affected during rainy season :

(c) if so, the nature of action being taken by the Government;

(d) whether estimates have been prepared for constructing bridges on the same ;

(e) if so the estimated amount therefor ; and

(f) when it will be taken up ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :-

(a) Two buses are plying from Atmakur to Rudravaram and Rudravaram to Atmakur two times a day. Another bus is plying from Nandyal to Rudravaram and Rudravaram to Nandyal four times a day.

(b) In the monsoon season the three brooks affect the traffic twice or thrice in a year due to floods. This obstruction will be for a short time of two to three hours.

(c) Proposals for improvements of the road including the construction of submersible causeways on the three brooks in question were submitted to the Rayalaseema Development Board.

(d) No Sir, but these may cost about Rs. 3 Lakhs.

(e) Does not arise.

(f) As and when funds beeome available.

శ్రీ సి. హెచ్. వెంగయ్య :— ఇది కర్నూలు జిల్లాలో చాలా ముఖ్యమైన రోడ్డు వర్షాకాలంలో బస్సులు నిలబడిపోయి, పాసింజర్స్ చాలా ఇబ్బందిపడుతున్నారు. మీరు ఇంకా ఎస్టిమేట్ వేయబోతున్నామనే పరిస్థితితప్ప, దానిని చెకప్‌చేసి, కంప్లీట్‌చేసేపరిస్థితిలో లేరు కాబట్టి; అసలు ఆ బస్‌రూట్‌ను కాన్సిల్‌చేస్తే, ప్రజలు బస్సురూట్‌లేదుగదా అని సుఖపడతారు. దానినిగూర్చి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :— నేను మనవిజేశాను. ఇది చాలా ముఖ్యమైనరోడ్డు అనే విషయంలో సందేహమేమీలేదు. జిల్లాపరిషత్తువద్ద డబ్బులేదు. ఎక్స్-డిస్ట్రిక్టుబోర్డు డబ్బు కూడా సరిపోవడంలేదు. రాయలసీమ డెవలప్‌మెంట్‌బోర్డుకు అప్లికేషన్‌పెట్టారు. ఈ సంవత్సరం, వారుకూడా—'దేర్ ఈజ్ నో ప్రొవిజన్ ఫర్ కమ్యూనికేషన్స్' అన్నారు. వచ్చినప్పుడు చూద్దాం.

ABSORPTION OF TRAINED V. L. Ws.

764—

1447—(B) Q.— Sri Vavilala Gopalakrishnayya (Sattenapalli) :— Will the Hon. Minister for Panchayathi Raj be pleased to state :

(*a*) whether the Village Level Workers who were trained at Rajendranagar since two years were absorbed, if so how many; if not, why; and

(*b*) when they will be absorbed in the services?

Sri T. Ramaswamy ;— (*a*) and (*b*) All the Village Level Workers trained in the Gramasevika Training Centre. Rajendranagar, since two years have been alloted to the Zilla Parishads. The Zilla Parishads and Panchayat Samithis are taking action to appoint them as Village Level Workers.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :— ఇందులో రెండు అసత్యాలు వున్నాయి— అబద్ధాలు అనకూడదు—రెండు సత్యదూరమైన విషయాలున్నాయి. మొట్టమొదట —వారు బాగా పనిచేస్తున్న విలేజ్ లెవెల్ వర్కర్సును సెలెక్టుచేసి, చదవమన్నారు: చదివిన తరువాత, ఉద్యోగం అంటే, మా పనికాదు, జిల్లాపరిషత్తుకు ఒప్పగించామన్నారు. జిల్లాపరిషత్తు మావద్దలేవు అన్నారు, ఉద్యోగాలు లేనప్పుడు ఎందుకు యీలేనిపోని ట్రెయినింగ్? కనీసం వారికి పాత ఉద్యోగంకూడా లేకుండాపోయే యీ లేనిపోని ట్రయినింగ్ ఎందుకు ?

శ్రీ టి, రామస్వామి :— ఇప్పుడు, గౌరవ సభ్యులు చెప్పినంతగా, యీ పరిస్థితి లేదు. మొట్టమొదట 67 వ సంవత్సరంలో 25 మంది ట్రెయినింగ్ అయినారు, వారందరికీ ఉద్యోగాలు వచ్చాయి. 68 లో 65 మంది ట్రెయినింగ్ అయినారు: అందులో 60 మందికి ఉద్యోగాలు వచ్చాయి; అయిదుగురు జిల్లాకు చెందినవారు, అప్పుడు అక్కడ లేవు. తరువాత అక్కడకు పంపించాము. అలాగే హయ్యర్ ట్రెయినింగ్‌కు సంబంధించి 78 మందిని సెలెక్టుచేశాము. వారివిషయంలో కూడా సీనియారిటీ ఆదంతాచూసి, వెయ్యమని చెప్పాము. బహుశా వారుకూడా అయిపోతారు. వారికి ఉద్యోగాలు ఇవ్వలేకపోతే ఎల్. డి. సిస్‌గా నయినా వారిని సెలెక్టుచేయమని, వారికి వున్న అర్హతలనుబట్టి ఉద్యోగాలలో వెయ్యమనికూడా ఇన్స్‌ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— అసలు ఉద్యోగాలు ఇవ్వడంకొరకు ఇది చేస్తున్నారా, లేక విలేజ్ లెవెల్ వర్కర్సుయొక్క అవసరం వుండి యీ విధంగా చేస్తున్నారా? అవసరమనుకునిచేస్తే, వారికి ఆ ఉద్యోగాలు లేకపోతే, ఇతర చోట్ల క్రియేట్‌చేసి ఇవ్వడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ టి. రామస్వామి :— అవసరమవడం వలననే సెలెక్టుచేసి, ట్రెయిన్‌చేశాము చివరికి వచ్చేటప్పటికి, కొంతమంది మిగిలిపోయినారు, వి. యల్. డబ్ల్యు పోస్టులు ఖాళీ అయ్యేంతవరకు వీరికి ఎల్. డి. సి పోస్టు ఇవ్వమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :— అధ్యక్షా, యీ వి. ఎల్. డబ్ల్యుస్‌గా సెలెక్టు కాబడినవారు ట్రెయినింగ్‌కు వెళ్ళిన తరువాత, వారి ప్లేస్‌లో టెంపొరరీగా అన్ క్వాలిఫైడ్ పీపుల్‌ను తీసుకున్నారు: అయితే ట్రెయినింగ్ అయిన ఆ క్వాలిఫైడ్ పీపుల్ వచ్చిన తరువాత కూడా వీరిని అందులో కంటిన్యూ చేస్తున్నారు. ట్రెయిన్ అయినవారికి పోస్టింగ్స్ ఇవ్వని విషయం ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ టి. రామస్వామి :— అటువంటి సంఘటనలు మా దృష్టికిరాలేదు. కాని, అది న్యాయంకాదు. అన్‌ట్రెయిన్డ్ పీపుల్‌ను కంటిన్యూచేస్తూ, ట్రెయిన్డు పీపుల్‌కు ఇవ్వక పోవడం న్యాయంకాదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— వి. ఎల్. డబ్ల్యుస్‌ను ఇప్పుడు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుగా వేస్తున్నారుగదా, పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుకు ప్రత్యేకమైన ట్రెయినింగ్ అవసరమంటున్నారు; అందుకుగాను షార్ట్‌టర్మ్ ట్రెయినింగ్ ఇవ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :— ఇవ్వాలనే ఉద్దేశం వున్నది. షార్టుటర్మ్ ట్రెయినింగ్ రెండు, మూడు నెలలు ఇవ్వాలనివుంది.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఈ ట్రెయిన్డు వి. ఎల్. డబ్ల్యుస్ ఎబ్జార్బ్ అయిన తరువాత, మిగిలిన వారిని ఎల్. డి. సిస్‌గా వేసి, టెంపొరరీగా వేసిన వారిని తీసివేస్తున్నారు. అసలు యీ ప్రాబ్లెంను సాల్వ్‌చేయడానికి ప్రభుత్వంవద్ద ఏదైనా పథకం వున్నదా? ఇతర డిపార్టుమెంట్సులో వీరిని ఎబ్జార్బ్‌చేయడానికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారా?

శ్రీ టి. రామస్వామి :— అదికూడా సెక్రెటరీస్, జిల్లాపరిషత్సుకు వ్రాశాము. కలెక్టర్సుకుకూడా, ఇంకా యెక్కడైనా వెయ్యడానికి వీలువుంటే వెయ్యమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

శ్రీ టి. పి. రాజన్ (పలమనేరు) :— మంత్రిగారు ట్రెయినింగ్ అయిన వి.ఎల్ డబ్ల్యు ను ఇతర డిపార్టుమెంట్సులో ఎబ్జార్బ్‌చేసుకోమని కలెక్టర్సుకు ఆదేశాలు ఇచ్చామన్నారు. కాని, ఎక్కడెక్కడా వేకెన్సీలులేవు. ట్రెయినింగ్‌కు వెళ్ళిన వారి ప్లేస్‌లో వేయబడిన అన్‌ట్రెయిన్డు పీపుల్ ఇంకా పనిచేస్తున్నారు వారిని తీసివేసి, వీరికి ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తారా? రెండవది — వీరు లిస్టు పంపించినప్పటికీ, జిల్లాపరిషత్తు సెక్రెటరీ, చైర్మెన్ వారికి ఇష్టమైనవారికే ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతున్నదిగాని, సీనియారిటీగాని, ప్రయారిటీగాని వారు చూడడంలేదు. దానిని గురించి కూడా ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :— నేను మనవి చేశాను. —నారాయణస్వామిగారి ప్రశ్నకు తప్పకుండా అన్‌ట్రెయిన్డు పీపుల్‌ను తీసివేసి, ట్రెయిన్డువారికి ఇవ్వాలని, ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము — We will see that it is done.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— ఈ వి. ఎల్. డబ్ల్యుస్‌కు, మెట్రిక్యులేషన్ చదివినవారు మూడేళ్ళు ట్రెయినింగ్‌కోర్స్ అంటున్నారు, అప్పాయింట్ చేసిన తరువాత, పదిహేనేళ్ళు అయినప్పటికీకూడా వారి అలాగే వుండే పరిస్థితివున్నది. హెచ్. ఎస్. సి. చదివి ఎల్.డి. సి. గా అప్పాయింట్ అయినవారికి ప్రమోషన్ వస్తుంది. అలాగే హెచ్. ఎస్. సి తరువాత, రెండేళ్ల ట్రెయినింగ్ తరువాత, వెటరినరీ కాంపౌండర్‌గా అయినవారికికూడా ప్రమోషన్ వస్తుంది. ఇలా, ఏ ఉద్యోగంలోనైనావారికే ప్రమోషన్ అవకాశాలున్నాయి. వీరికి మాత్రం ఇటువంటిదేమీ లేకపోగా, బాధ్యతలు మాత్రం పెరుగు

తూవుంటాయి; లేబర్ ఇన్స్పెక్టర్ అని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని, ఇలా పెంచుకుంటూ పోతున్నారేగాని, వారికి ప్రమోషన్ అవకాశాలు మాత్రం లేవు. ఈ విషయం ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :— ఇది యీ ప్రశ్నలో ఉత్పన్నించదు. అయినప్పటికీ, మేము ప్రమోషన్ ఇవ్వడానికి ఏమైనా వీలుంటుందేమోనని ఆలోచిస్తున్నాం.

శ్రీ పి. వి. కె. రావు :— ఈ వి. ఎల్. డబ్ల్యుస్ డ్యూటీస్ ఏమిటి? వారు విలేజెస్‌ను లెవెల్ చేస్తారా? లేకపోతే విలేజెస్‌లో వీరిని లెవెల్ చేస్తున్నారా? అలాగే, టౌన్ లెవెల్ వర్కర్సుకూడా వున్నారా? ఈ భాష ఎక్కడ నుండి నేర్చుకున్నారు? అమెరికా నుంచా? ఇంగ్లీషుభాషనుంచా? వారి డ్యూటీస్ ఏమిటి?

శ్రీ టి. రామస్వామి :— విలేజ్ లెవెల్‌వర్కర్సు అంటే - గ్రామస్థాయిలో పని చేసేవారు.

శ్రీ పి. వి. కె. రావు :— లిటరల్ ట్రాన్స్‌లేషన్ అన్నమాట. గ్రామస్థాయిలో పనిచేసేవారట. మిగతవారు గ్రామస్థాయిలో పనిచెయ్యరన్నమాట!

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— ఈ మధ్య పంచాయతీరాజ్ ఎలక్షనుల మీద ఆ మంత్రిగారు చాలా నిస్పృహగా ఒక స్టేటుమెంటు ఇచ్చారు. కాబట్టి పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు యబాలిష్ చేయడమో, యీ శిక్షణా తరగతులు మూసేయడమో చేస్తారని అనుకోవచ్చా?

మిస్టర్ స్పీకర్ :— వారి అనుభవాలా....

MISAPPROPRIATION BY THE SURPANCH, DARSI

765—

* 1454-(C) Q.— Sri R. Mahananda :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that there are complaints from the M.L.A., Ex.M.L.A. and members of Darsi, Ongole District, against the Sarpanch, Darsi about maladministration and misappropriation of huge sums;

(b) whether it is a fact that a show cause notice was served on him, one year back for removal ; and

(c) at what stage this matter stands now ?

Sri T. Ramaswamy :—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The Sarpanch was of the charges levelled exonerated against him.

శ్రీ ఆర్. మహానంద :— నాలుగు సంవత్సరాలనుంచి కంప్లైంటు వుంటే ఎప్పుడు విచారణ చేశారు ? కలెక్టరు అతనికి నోటీసు యివ్వడములో ఏయే కారణాలు చూపించారు. ఎగ్జానరేట్ చేయడానికి ఫైనల్‌గా తీసుకున్న నిర్ణయాలేమిటి ?

శ్రీ టి. రామస్వామి :— ఇది ఆలస్యమైంది: 65వ సంవత్సరంలో అప్పుడు శాసనసభ్యులు పిటీషను పెట్టారు: కలెక్టరు ఎంక్వయిరీ చేయడం చాలా ఆలస్యమైంది: రికార్డ్సు లేవని, సివిలు కోర్టులో వున్నాయని కారణాలు చెప్పారు: గౌరవ సభ్యులు మహానందగారు ప్రశ్న వేసినప్పుడు కూడా త్వరగా పంపించమని కలెక్టరుకు యిన్‌స్ట్రక్షన్సు యిచ్చాము. 26 11 69న పంపించారు. 7 చార్జీలు లెవల్ చేశారు: డెప్యూటీ సెక్రటరీ యివన్నీ ఎగ్జామిన్‌చేసి, యివి సీరియస్ చార్జీలు కాదు, వేస్తే సర్‌ఛార్జి వేయవచ్చు: లేక పోతే లెదు అని — డ్రాప్‌చేయడం జరిగింది:

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పెద్ద మొత్తం దుర్వినియోగం: పరిపాలనలో అక్రమం చేయడం గురించి మంత్రిగారు అవునని సమాధానం చెప్పారు, ధన దుర్వినియోగమూ, పరిపాలనాధికార దుర్వినియోగమూ జరిగిన తరువాత వారిమీద తీసుకున్న యాక్షను ఏమిటి? ఆలస్యానికి కారణాలేమిటి? ఇటువంటి కేసును గురించి యిది పెద్ద నేరం కాదని ఎట్లా చెబుతున్నారు ?

శ్రీ టి. రామస్వామి :— డ్రాప్ చేశామని మనవి చేసాను. నేను యిల్లిటరేట్‌ను, నాకు తెలియదు అని చెప్పారు. ఇది పెద్ద సీరియస్ ఛార్జి కాదు, 131 రూపాయలకు సంబంధించి సర్చార్జి ఎంతవేస్తే అంత వేయమని [illegible]శారు. ఇవన్నీ టెక్నికల్ ఛార్జీలు. పెద్ద ఛార్జీ ఏమంటే గవర్నమెంటు పర్మిషను లేకుండా పంచాయతీ యింటరెస్టు దృష్ట్యా 78 వేల రూపాయలు వారు అడ్వాన్సు చేశారు. ఈలాంటి టెక్నికల్ తప్పులు తప్ప ఏమీ లేదని డ్రాప్ చేశారు.

Starting of a Girls' Polytechnic at Anantapur

766—

* 1478 Q — Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) — Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there are proposals to start a Girls' Polytechnic at Anantapur ; and

(b) if so, the stage at which the matter now stands ?

The Minister for Education (Sri P.V. Narasimha Rao):-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ టి. పి. రాజన్ :— స్త్రీల పాలిటెక్నిక్ హైదరాబాదులో ఉన్నది. రాయలసీమ నుంచి యిక్కడకు వచ్చి చదవాలంటే కష్టంగా ఉంటుంది. కాబట్టి రాయలసీమ ప్రాంత ములో - అనంతపురంలోగాని మరొకచోటగాని - ఒక గరల్స్ పాలిటెక్నిక్ పెట్టించే విషయం పునరాలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆలోచిస్తామని చెబితే తప్పకుండా ఆలోచించ వలసి వుంటుంది. కాని ప్లాను ప్రొవిజనులో అటువంటి అవకాశం ఏమీ కనుపించడంలేదు. ఇందులో పాసైనవారికి కూడ ఉద్యోగాలు అట్టే లేవు. కేంద్ర ప్రభుత్వమువారు యీ డిప్లమా కోర్సులు యింక తీయవద్దు అవి ఖచ్చితంగా చెబుతున్నారు. ఈ యిబ్బందు లున్నాయి.

STARTING OF A JUNIOR COLLEGE AT CUMBUM

767—

* 1297 Q.— Sri Poola Subbiah (Yerragondipalem) :— Will the hon. Minister for Education be pleased to state :

(*a*) whether it is a fact that the Government decided to start a Junior College at Cumbum, Kurnool District in August 1969 and dropped the proposal later ; and

(*b*) if so, what are the reasons therefor ?

Sri P. V. Narasimha Rao :—

(*a*) No Sir, it has not been dropped.. It will be considered during the current academic year, provided there is need to start the Junior College and the required conditions are fulfilled in time.

(*b*) Does not arise.

శ్రీ పి. సుబ్బయ్య :— గత శాసనసభలో మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు తప్ప కుండా యీ ఎకడమిక్ యియరులో ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటి సమాధానం చూస్తుంటే వారు ఒక అడుగు వెనుకకు వేసినట్లు వున్నది. ఇదేమిటి ?

శ్రీ పి. వి: నరసింహారావు :— డ్రాప్ చేశారా అంటే చేయలేదని చెప్పాను. వెనుకకు అడుగు వేయలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :— ఈ ఏకడమిక్ యియరులో స్టార్టు చేస్తారా ?

Sri P. V. Narasimha Rao :— That is what I said. It is going to be considered in this Academic year.

శ్రీ పి. వి. కె. రావు :— ఈ ఎకడమిక్ ఇయరు ఎప్పుడు ప్రారంభం చేస్తుంది? ప్రారంభమైందా? ఇకముందవుతుందా ?

Sri P. V. Narsimha Rao :— It will just start.

శ్రీ పిహెచ్. వెంగయ్య :— క్రిందటి సమావేశంలో కంభంలో వచ్చే సంవత్స రం తప్పకుండా ప్రారంభిస్తామని హామి ఇచ్చారు: నాకు ఉత్తరం కూడా వ్రాశారు. అక్కడి ప్రజలు పదవేల రూపాయల కంట్రిబ్యూషన్ను కూడ వసూలు చేశారు: డ్రాప్ చేసినట్లుగా నాకు తెలియడం లేదు కాని, ఇక్కడ మంత్రిగారు ఇచ్చే హామీలు తప్ప క్రింద ఉద్యోగులు వచ్చి ప్రారంభించడానికి ప్రయత్నాలు చేయడం జరగడం లేదు. వెంటనే ఉద్యోగులను పంపి తగు ఏర్పాట్లు చేయకపోతే పిల్లలకు ఇబ్బందిగా వుంటున్నది కాబట్టి అట్టి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— పూనుకొంటున్నాము. We have already asked the D. E. O. to give us the report about the facilities available there and the additional facilities required. After that report comes, we will take action.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— ఈ సంవత్సరములో తూర్పు గోదావరి జిల్లాలో క్రొత్తగా జూనియర్ కాలేజీలు పెట్టే అవకాశమున్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు — లేదు: One thing I would like to add From Kakinada there has been a request recently. It is not as if we are starting the new college. May be one Institution wants to start a junior College We would reduce our own Intermediate sections in the Government College and allow them. That is under consideration.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి (ఎల్లారెడ్డి) :— కర్నూలు జిల్లాలో జూనియరు కాలేజీలు యెన్ని వున్నాయి? గరల్స్‌కు ప్రత్యేకం ఉన్నాయా?

శ్రీ పి. వి. నరసింహారావు: సరిపడ్డా ఉన్నాయి. కాని, యెన్ని అనేది నాకు జ్ఞాపకం లేదు.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి :— విద్యామంత్రిగారికి - ఆయనకు తెలియదంటే ఎట్లా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఉజ్జాయింపుగా చెప్పమంటే ఏడో, యెనిమిదో, తొమ్మిదో అని చెప్పగలను కాని యిన్ని అని చెప్పడానికి నోటీసు కావాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— ఈ జూనియరు కాలేజీలు యెక్కడెక్కడ ప్రారంభిస్తున్నారు ? ఈ సంవత్సరం యెప్పటినుంచి యెడ్మిషన్సు తీసుకోవాలి? పి.యు.సి.కి యెవరు ? తరువాత, వీటిని గురించి ప్రభుత్వం ప్రకటన చేయకుండా, ఎం. ఎల్. సీ లు వెళ్లి తెచ్చుకొని ప్రకటించుకోడమేనా ?

Sri P. V. Na si nha R io :— Two days back orders have been issued and I will give a copy of the orders to the hon. Member.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— గవర్నమెంటు ప్రకటన చేయడం మరిచి పోయి - ఎం. ఎల్. సీ.లు కాగితాలు తీసుకుపోయి స్కూల్సుకు పర్మిషను ఇచ్చారంటే అది నిజమో, అబద్ధమో తెలియక స్టూడెంట్సుకు యిబ్బందిగా ఉన్నది. డబ్బు యిష్టం వచ్చినట్లు వసూలు చేస్తున్నారు. ఇదేమి పద్ధతి ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఏం. ఎల్. సీ.లు మా దగ్గరనుంచి లిస్టులు తీసుకువెళ్లి అక్కడ ప్రకటిస్తే మేము ఆపగలమా. Junior Colleges are given if and when conditions are fulfilled. There cannot be a consolidated list or a list of colleges which we wanted to start. కండిషన్సు ఫుల్‌ఫిల్ అయినప్పుడు యివ్వడం జరుగుతున్నది. జి. ఓ. పాస్ చేస్తున్నాము. పి. యు. సి. గురించి కూడా రెండు రోజుల క్రితమే ఆర్డర్సు యిష్యూ చేయడం జరిగింది. వాటికి కూడా ఆర్డరు కాపీ యివ్వమంటే ఇస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎవరికో యిచ్చి ప్రచారంకోసం వారిచేత యెందుకు ప్రకటింపచేస్తారు? అసలు గవర్నమెంటు నడుస్తోందా?

శ్రీ పి. వి. నరసింహారావు: — గవర్నమెంటు ఉన్నదో లేదో వారే చెప్పాలి. కాని, మొన్న ఆర్డర్సు ఇస్యూ అయినాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ ఆర్డర్సు ప్రెస్సుకు యెందుకివ్వలేదు? ఇండివిడ్యువల్స్‌కు యెందుకిచ్చారు?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆర్డర్సు పాస్సైనది. నేను సంతకము చేశాను, డి. పి. ఐ. ఆఫీసునుంచి ప్రెస్సుకు ఇవ్వబోతున్నారు.... If there is an interested individual who wants to know what is happening, there is nothing wrong in giving him information. There is nothing confidential about it It is going to appear in the Press in a day or two.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— జూనియర్ కాలేజీలు కొన్ని ప్రారంభమైనాయి. నడుస్తున్నాయి. ప్రిన్సిపాల్సు వచ్చారు. కాలేజీలు అంటూ ప్రారంభమైనవితప్ప లెక్చరర్లు రాలేదు. వాటిని సరిగా నడిపించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— తెలంగాణా ప్రాంతంలో మనకు కావలసిన లెక్చరర్లు తగిన అర్హతలు కలవారు లేకుండా ఉన్నారు, కొన్నిచోట్ల కావలసిన అర్హతలు కలవారు లేరు. వాటిని సర్దుబాటు చేస్తున్నాము. మొన్ననే క్రొత్తవారిని నియామకం చేయడం జరిగింది. అవసరమైనంతమంది దొరుకుతారని ఆశిస్తున్నాము. లేకపోతే ఆల్టర్నేటివ్ ఆలోచించవలసి ఉంటుంది.

STOCKMAN TRAINING CENTRE AT WARANGAL

768

* 1447-(Y) Q —Sri C. Janga Reddy (Put by Dr. T. S. Murthy):- Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) whether G. O Ms No 2169, dated 5-7-66 was issued for the starting of 'Stockman Training Centre' at Warangal;

(*b*) whether a Memo No. 5591-A. H. I/66-2, dated 19-12-66 was also issued for constructing buildings for the Centre there ·

(*c*) if so, the reason why it has not been started so far; and

(*d*) whether any Government Officials have recommended for shifting it to Hyderabad?

The Minister for Agriculture (Sri K. Venkataratnam):—

(*a*) and (*b*): Yes Sir, The Stoekman training Course was started at Warangal. 20 were trained in first batch from December 66 and 50 in the second batch from July 1968.

(*c*) The matter with regard to construction of buildings during 1966-67 was pursued with the Chief Engineer. The Superintending Engineer informed tkat there was no response to the tender notice and the Executive Engineer was asked to invite short notice

శ్రీ కాకాని వెంకటరత్నం :— హైదరాబాదులో సుఖంగానే ఉన్నారు.

శ్రీ టి. యస్. మూర్తి ;— ఆఫీసర్లు చెప్పినంత మాత్రం చేత చేయడమేనా? ఈ విధంగా ఒక ఊరిని ఇన్‌సల్ట్ చేస్తే యెట్లా? అక్కడ ఉండే వారందరు చచ్చి పోతున్నారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఇంత చెప్పేవారు ఆ నాడు అక్కడవుండే విద్యార్థులకు రక్షణ కల్పించలేకపోయారు.

శ్రీ టి. ఎస్. మూర్తి:— రక్షణ కల్పించవలసింది ప్రభుత్వం. ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోయింది. అది ప్రభుత్వం బాధ్యత .

శ్రీ కాకాని వెంకటరత్నం:— కల్పించవలసిన రక్షణ ప్రభుత్వం కల్పించింది. అక్కడ బిల్డింగులు లేనందువల్ల తాత్కాలికంగా ఇక్కడ పెట్టారు.

శ్రీ టి. ఎస్. మూర్తి:— బిల్డింగులు కట్టిన తరువాత తిరిగి అక్కడకు షిఫ్ట్ చేస్తామని హామీ ఇస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఒక నిర్ణయం తీసుకున్నారు, ఇప్పుడు ఎట్టి హామీ ఇవ్వలేను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— రక్షణ లేకపోయిందంటే ఏ విధమైన రక్షణ లేకపోయింది, ఎందుకు షిఫ్ట్ చేశారో క్లియర్‌గా చెబుతారా.

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఆయన రిపోర్టు చాలా పెద్దది, చదవాలంటే చాల టైమ్ పడుతుంది. క్లుప్తంగా చెబుతాను. 28 1-69 వ తేదీన మధ్యాహ్నం క్లాసులు పూర్తి కాగానే విద్యార్థులు హాస్టలుకు భోజనానికి వెళ్ళారు. హఠాత్తుగా కాలేజి విద్యార్థులు మెడికల్ కాలేజిపైన దాడి చేయగా పోలీసులు కలుగజేసుకున్నారు. ఈ గుంపు పాలిటెక్నిక్‌కు వెళ్ళారు. మధ్యాహ్నం 1-30 గంటలకు పశు వైద్య కళాశాల ఆవరణలోనికి జొరబడ్డారు. అక్కడ అద్దములు మొదలైనవి పగులగొట్టారు. ఆంధ్ర విద్యార్థులు ఎక్కడ ఉన్నారని అడిగారు. ఆంధ్ర విద్యార్థులను....

శ్రీ సి. వి. కె. రావు:— ఇక చాలు లెండి.

శ్రీ ఆర్. మహానంద:— ఇప్పుడు నార్మల్ పరిస్థితులు వచ్చాయి. కనుక ఇప్పుడైనా షిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఆలోచనలో లేదు.

శ్రీ బి. ఎస్. మూర్తి:— ఇటువంటి ఇన్సిడెంట్సు వరంగల్లులో జరిగాయా? హైదరాబాదులో కూడా జరిగాయా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— అక్కడ బాగానే జరుగుతోంది.

శ్రీ పి. వి. కె. రావు:— హైదరాబాదులో నాగరికతగా జరిగి ఉంటాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— రక్షణ లేనందువల్ల షిఫ్ట్ చేసామని చెప్పడం బాగాలేదు. రేపు పొద్దుట ఆఫీసులలో ఏమైనా జరిగితే ఆఫీసులకు రక్షణ లేదని వాటిని కూడా షిఫ్ట్

చేస్తారా? ఇతర కారణాలు ఏమైనా ఉంటే ఇక్కడ పెట్టడం అవసరం. అన్ని హైదరాబాదులోనే తెచ్చి పెడతామని అనడం ఎంతవరకు సమంజసం?

శ్రీ కాకాని వెంకటరత్నం:— హైదరాబాదు కూడా సెంటరులోనే ఉంది, లోగడ రోజులలో కాకినాడలో ఉన్న దానిని తెచ్చి వరంగల్లులో పెట్టారు. వరంగల్లులోని పరిస్థితులవల్ల దానిని హైదరాబాదులో పెట్టారు. హైదరాబాదులో భాగానే ఉంది.

శ్రీ పి? వి. కె. రావు:—కాకినాడలో ఉన్న దానిని నాతో చెప్పకుండా ఎందుకు ఎత్తివేసారు?

NATIONALISATION OF BUS-ROUTES IN THE STATE

769—

* 1450-(Q) Q.—Sarvasri G. Rajaram (Balkonda) and P. Narasinga Rao (Huzurabad):— Will the hon. Minister for Transport be pleased to state .

(*a*) whether it is a fact that 80 routes have been notified in Kurnool District for Nationalisation and not one has been taken over ;

(*b*) whether it is a fact that four routes have been notified and approved and permits are under issue in Warangal and Khammam District : and

(*c*) if so, the reasons for the above discrimination for not taking at least one out of 80 and taking 4 routes in Telangana ?

Dr. M. N. Lakshminarasayya :—

(*a*) No Sir, out of six approved schemes, only two have been taken over.

(*b*) No Sir, out of five approved schemes the High Court vacated stay orders in respect of three cases and necessary steps have been taken for implementation.

(*c*) No Sir, there is no discrimination. Due to paucity of funds and on account of the ban imposed by the Government that no capital expenditure should be incurred in Andhra area, the schemes could not be implemented in Andhra area. In Kurnool district the remaining four routes are new and require additional buses for operation, for which funds are not available.

శ్రీ పి. సుబ్బయ్య:— మనకు డబ్బు లేదంటున్నాము. రూట్లు వేలాం వేస్తే తప్పకుండా డబ్బు వస్తుంది. మన రూట్లు ప్రవేటువారికి ఇచ్చాము. ఆ రూట్లు మనం తీసుకుంటున్నాము. డబ్బు ఎవరికి ఇవ్వాలో అర్థం కావడం లేదు. డబ్బు ఇవ్వాలి అనుకున్నా ఒక బాండు రూపంలో ఇచ్చి దానిపై పే చేయవచ్చును కదా. మొదట బొక్కసానికి డబ్బు వస్తుంది. కార్యక్రమాలపై ఖర్చు చేయవచ్చును. ఇదేమి సోషలిస్టు పాటరన్?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— వేలాం వేయడానికి వీలులేదు. ఆలిండియా పాలసీ. ఇంటర్నల్ రిసోర్సెస్ చూచుకోవాలని చెప్పారు.

Sri G. Rajaram:— May I know from the Minister that whether the 80 routes have been nationalised in Kurnool District or not ?

Dr. M. N. Lakshminarasayya :— Long back, bus routes in Kurnool District were nationalised.

Mr. Speaker:— The Supreme Court said that the procedure followed by the Government is not proper and they set aside the orders. The Government are not in a position to advance moneys for putting extra A. P. S. R. T. C. Buses.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు.— అధ్యక్షా, ఆంధ్ర ప్రాంతంలో క్యాపిటల్ యిన్వెస్టుమెంట్ చేయకూడదని గవర్నమెంటు నిర్ణయం అన్నారు. ఎందువల్ల ఆ విధంగా నిర్ణయించారు? క్యాపిటల్ యిన్‌వెస్టుమెంటు చేస్తే రిటర్న్ వస్తుంది కదా, ఉపయోగం ఉంటుంది కదా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— రీసెంటుగా తెలంగాణా సర్‌ప్లసెస్ డిప్లైడ్ ఆయ్యేవరకు క్యాపిటల్ యిన్వెస్టుమెంట్ చేయకూడదని తాత్కాలికంగా నిర్ణయించడం అయింది?

Conversion of Three—Wheels Vespa Pick-up Van into an Auto—Rickshaw

770—

* 1448—(1) Q.— Sarvasri Sultan Salahuddin Owaisi (Charminar) and Khaja Nizamuddin (Yakutpura) :— Will the Hon. Minister for Transport be pleased to state :

(*a*) whether it is a fact that the three wheels vespa 1.50 cc pick-up van is eligible for conversion into an auto-rickshaw under the Motor Vehicles Act, 1939 ;

(*b*) if so, whether the R. T. A., Hyderabad has accorded any sanction for such conversions during the last two years; if so, what are they ;

(*c*) whether it is also a fact that the R. T. A. Hyderabad, is now refusing permission for such conversion ;

(*d*) if so, what are the reasons therefor ; and

(*e*) whether the Government will declare a clear cut and consistent policy in this regard to avoid inconvenience to scores of aspirants and applicants ?

Dr. M. N. Lakshminarasayya :—

(*a*) There is no restriction under Motor Vehicles Act, 1939 for conversion of the 3 wheelers Vespa, 1-50 cc pick-up van into an Auto-Rickshaw.

(b) Yes Sir. Three vehicles bearing Nos. A. P. T. 7210, 7212, and 8965 were permitted such conversion.

(c) Yes Sir.

(d) The President of the Auto Rickshaw Operators Association has represented that the conversion of pick-up vans into Auto-Rickshaws will defeat the very purpose for which they are manufactured and requested not to entertain sucn applications, on the ground that conversion of pick-up vans into Auto-Rickshaws within a period of two years is not in order as the vehicle should be used for the purpose for which it is delivered for a period of two years.

(e) This is under the active consideration of the Government.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) ہائی کورٹ مین رٹ کرنے کے بعد انکو تبدیل کرنے کی اجازت دی گئی۔ اب گورنمنٹ کی موجودہ پالیسی کیا ہے

Dr. M. N, Lakshminarasayya :— That is what I said. It is under the active consideration of the Government to decide the policy.

SALES TAX DUES IN SRIKAKULAM AND VIZAG DISTRICTS

771—

* 324 (1922) Q.— Sri Nicherla Ramulu Takkali) :— Will the Hon. Minister for Finance be pleased to state :

(a) the yearwise details of sales tax dues outstanding in Visakhapatnam and Srikakulam district as on 31—3—1969 ; and

(b) the reasons for the delay to collect the arrears?

The Minister for Finance (Sri K. Vijayabhaskar Reddy) :—

(a) A statement showing the yearwise details of sales tax arrears which include old and current arrears in Visakhapatnam and Srikakulam districts as on 31—3—1969 is placed on the Table of the House.

(b) A statement showing the various stages at which the amounts were pending recovery is placed on the Table of the House.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE
(VIDE ANSWER TO L. A. Q. No. 1922 [771]

Statement showing the yearwise sales tax arrears which include current and old arrears under Andhra Pradesh General Sales Tax Act, in Visakhapatnam and Srikakulam Districts as on 31—3—1969.

Year	Visakhapatnam District.	Srikakulam District.
	Rs.	Rs.
1946-47	—	—
1947-48	254	—
1948-49	31,776	3,088
1949-50	19,537	599
1950-51	6,030	6,931
1951-52	3,807	3,577
1952-53	1,060	1.481
1953-54	8,449	—
1954-55	22,441	788
1955-56	4,212	5,834
1956-57	14,527	10,278
1957-58	84,950	46,189
1958-59	5,773	17592
1959-60	25,546	10,727
1960-61	20,23,377	43,461
1961-62	49,645	9,082
1962-63	1,42,415	50,803
1963-64	9,71,836	40,656
1964-65	1,45,902	28,882
1965-66	64,361	2,35,772
1966-67	1,52,436	1,25,840
1967-68	30,39,008	73,954
1968-69	3,27,546	70.699
Total :—	75,44,888	7,86,233

II

Statement showing the various stages at which arrears (old and current) are pending collection in Visakhapatnam District and Srikakulam District as on 31—3—1969.

Particulars.	Visakhapatnam District.	Srikakulam District.
	Rs.	Rs.
Since Collected	4,022	706
Write off proposals	55,419	25,025
Amount covered by Acquittals	4,714	—
Amount covered by stay orders of High Court	4,80,945	1,43,570
Amount covered by Stay orders of Sales Tax Appellate Tribunal	—	3,18,519
Amount covered by Stay orders of Deputy Commissioner	17,582	180
Amount covered by stay orders of Assistant Commissioner	29,438	2,967
Amount covered by stay orders of Commercial Tax Officer	1,513	—
Amount covered by Court Injuction orders	—	5,556
Amount covered by prosecutions	6,116	17,375
Amount to be realised by Courts	—	1,481
Amount covered by Insolvancy petitions.	6,958	3,313
Amount covered by Revenue Recovery Act.	1.09,717	85,364
Amount covered by Central Revenue Recovery Act	1,57,362	—
Amount covered by non expiry of notice time	17,864	—
Amounts due from Co-operative Societies	10,998	—
Amounts covered under Section 17	92,844	14,900
Amounts covered under correspondence	85,691	17,318
Collectable balance.	64,63,705	1,49,959
Total :—	75,44,888	7,86,233

శ్రీ అర్. మహానంద :— టేబిలుమీద పెట్టిన స్టేటుమెంటులో రిట్స్ వగైరాలు కాకుండా కలెక్టబుల్ బ్యాలెన్స్ విశాఖపట్టణం జిల్లాలో రు. 64,63,705 ఉన్నది. దానిని వసూలు చేయడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారా? ఎప్పటి లోపల వసూలు అవుతాయి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి — శ్రద్ధ తీసుకుంటున్నాము. దానికి ప్రొసీజరు ఉంది. దానిని ఫాలో అవుతున్నాము. అఫ్టరాల్ 65 లక్షల రూపాయలు రికవరబుల్ ఎరియర్స్ పెద్దవి కావు.

శ్రీ పి. వి. కె. రావు — 1960-61లో 20 లక్షల పైగా అరియర్సు ఉన్నాయి అన్నారు. 67-68లో 30 లక్షల పైగా అరియర్సు ఉన్నాయి అన్నారు. 1960 61 నుంచి పెరిగింది కాని తగ్గలేదు. వాటిని వసూలు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి — 1960 61 నాటి విశాఖపట్టణం పరిస్థితి ఈనాటి పరిస్థితి ఒకసారి రావుగారు చూస్తే తెలుస్తుంది. చాలా ఎక్స్‌పాండ్ అయినది. ఇండస్ట్రియలైజేషన్ విపరీతంగా అయినది. Strict measures are being taken to recover the arrears.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — 64 లక్షలు కలెక్టబుల్ అరియర్సు అన్నారు. వసూలు కాకుండా యెందుకు ఉండిపోయింది? పెద్దవారికి యెందువల్ల రక్షణ యిస్తున్నారు? ఇండివిడ్యుయల్ లిస్టు యిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— అదే చెప్పాను కదా. వేరియస్ స్టేజెస్‌లో ఉంది. వసూలు చేయడానికి ఒక ప్రొసీజరు ఉంది. There is procedure in collecting all these taxes They are taking measures to recover the arrears. ఇండివిడ్యుయల్ లిస్టు నా దగ్గర లెదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దానిలో క్లియరుగా చెప్పారు. కలెక్టబుల్ బ్యాలెన్సు అన్నారు. వసూలు చేయడానికి ఏమీ యిబ్బంది లేనటువంటిది 64 లక్షలు ఉందని చెప్పారు. ఎందుకోసం వసూలు చేయకుండా ప్రొటెక్షను యిస్తున్నారు? ఎవరి యిన్‌ఫ్లుయన్సు వల్ల?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ;— బ్రేకప్ ఫిగర్సు కావాలంటే యిస్తాను. కలెక్టబుల్ బ్యాలెన్స్ అంటే సేల్సుటాక్సు అక్టు ప్రకారం అప్పీల్సు, రివిజన్సు అవన్నీ ఉన్నాయి. డిప్యూటీ కమిషనరు, బోర్డు అవన్నీ అయిన తరువాత కోర్టుకి జూరిస్డిక్షన్ ఉంది. అంత కంటె ప్రొటెక్షన్ ఏమీ లెదు.

State Insurance Department

772—

* 1449-(B) Q.— Smt. J. Eswari Bai :— Will the hon. Minister for Finance be pleased to state :

(*a*) whether the State Insurance Department is functioning properly and whether any annual report of the working of this Department is being published, if not, why and if so, whether a copy of the latest report will be placed on the Table of the House ; and

(*b*) is it a fact that claim cases, loan cases and issue of policies are kept pending for long period i.e., three to five years ?

Sri K. Vijayabhaskara Reddy :—

(*a*) The annual report of the working of this Department for 1967-68, has been published in the A. P. State Administrative Report 1967-68, a copy of this publication was already placed on the Table of the House. The latest report which will be published in the A. P. State Administrative Report 1968-69 under print.

(*b*) Yes. The details of unsettled claims including excess refunds, bonus cases etc., for the last three to five years are detailed below :—

Year.	No. of claims pendig or unsettled.
1966—67	234
1967—68	285
1968—69	347
1969—70	495
	1,361

Government have recently sanctioned some additional staff with a view to improve the working of the Department and to give better service to the subscribers.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి.— క్లెయిమ్ కేసెస్, లోన్ కేసెస్, పాలసీలు ఇవన్నీ పెంతింగ్‌లో పెట్టారు. ఎంతవరకు పెండింగులో ఉంటాయి ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— పెండింగ్ కేసులను గురించి చెప్పాము. 1361 కేసులు ఉన్నాయని చెప్పాను. దానికి కొన్ని ఇబ్బందులున్నాయి. కరెక్ట్ యిన్ఫర్మేషను లేక రూల్సును దృష్టిలో పెట్టుకొని కరస్పాండెన్సు జరుగుతున్నది. The pending cases relate to unsettled claims includidg excess refunds, bonus cases, non-receipt of claims, complaints, etc., etc. We have also taken a decision to strengthen the Department.

RENOVATION OF BHADRACHALAM AND SRISAILAM TEMPLES

773—

* 1244 Q.— Sri C. V. K. Rao :— Will the hon. Minister for Endowments be pleased to state :

(*a*) whether the Bhadrachalam and Srisailam Temples were renovated ; and

(*b*) if so, when and what was the expenditure ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :—

(*a*) Yes, Sir.

(*b*) The renovation work in respect of both the temples is under progress. The expenditure in respect of Bhadrachalam temple incurred as on 27-2-1970 is Rs. 20,14,178.37. The expenditure incurred in respect of Srisailam Devastanam as on 1-12-69 is Rs. 11,07,003.86.

ఎ. అవునండి.

బి. ఈ రెండు దేవాలయముల యొక్క పునరుద్ధరణ పని అభివృద్ధిలో వుంది. భద్రాచలం దేవాలయమునకు ఖర్చు 27-2-70వ తేదీ నాటికి రు. 20,14,178.37 పైసలు శ్రీశైలం దేవాలయమునకు 1-12-69వ తేదీ నాటికి రు. 11,07,003.86 పైసలు.

శ్రీ పి. వి. కె. రావు :— భద్రాచలంలోను, శ్రీశైలదేవాలయంలోను ఉన్న దేవుని పేర్లు ఏమిటి? ఎంతకాలంనుంచి వారు అక్కడ ఉంటూ వచ్చారు?

శ్రీ అర్. రామలింగరాజు :— భద్రాచలంలో ఉన్నటువంటి దేవుడు శ్రీ సీతారామస్వామి. శ్రీశైలం దేవాలయంలో ఉన్నవారు శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి. వారు ఎవరికి తెలియనప్పటినుంచి కూడా అక్కడ ఉన్నారు.

Assaulting of an Archaka by the Assistant Commissioner of Endowments Department

774—

* 1447-(H)Q.—Sarvasri T. V. S. Chalapathy Rao, (Vijayawada (East) Ch. Satyanarayana, (Ponduru) and K. Krishna Murthy (Harichandrapuram) :— Will the Hon. Minister for Endowments be pleased to state .

(*a*) is it not a fact that Sri Sivakoti Suryanarayana Murthy, an Archaka of Rajeswaraswamy Temple in Chagallu, West Godavari District was assaulted on the 20th and 21st of January 1970 by the Assistant Commissioner of Endowments Department, Eluru while camping at Chagallu; and

(*b*) if so, what is the action taken by the Commissioner against the said Assistant Commissioner ?

Sri R. Ramalinga Raju:—

(*a*) No. Sir.

(*b*) Does not arise.

ఎ) లేదు.

బి) ఉత్పన్నముకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అసలు కొట్టనే లేదా? లేక రెండవ దానికి జవాబు ఉత్పన్నంకాదని చెప్పడానికి మొదటిది లేదంటున్నారా? కొట్టిన మాట నిజమో కాదో విచారణ చేస్తారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:— కొట్టినమాట నిజం కాదని కోర్టువారు నిర్ణయించారు.

శ్రీ కె. గోవిందరావు:— దెబ్బ తినిన వాడిని అడుగలేకపోయారా?

మిస్టర్ స్పీకర్.— కేసు రుజావు కాలేదని కోర్టువారు కొట్టేశారు అని మంత్రి గారి అభిప్రాయం. అవునా;

శ్రీ ఆర్. రామలింగరాజు:— అవునండి.

CONSTRUCTION OF GROYNE IN SRIKAKULAM DISTRICT.

775—

* 437 Q.—Sri M. B. Parankusam (Vunukuru) :- Will the Hon. Minister for irrigation be pleased to state :

(a) when the estimates were prepared for the construction of groyne to :

(1) Bhairi Channel on Vamsadhara river :

(2) Sayanna channel on Nagavalli river; and

(3) Sekharapilli Channel on Suvarnamukhi river in Srikakulam District.

(b) when the said three works were taken up and the stage at which they stand at present ;

(c) the amount of expenditure incurred so far on each of the said works ;

(d) whether the groins on the above three channels will be completed before 1969-70 ; and

(e) if not, the reasons therefor ?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy):— The answer is placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE.

(a) & (b) (I) An estimate for providing rough stone groyne on left flank of Vamsadhara for 800' length amounting to Rs. 74,600/- was sanctioned in 1968-69. The work was started In April 1968 and completed in March 1969.

(II) An estimate for special repairs and extension of rough stone groyne in river Vamsadhara to divert water to BHAIRI channel, amounting to Rs. 78,800/- was sanctioned in 68-69. The work was started in March 1969, but it was stopped at the end of July 1969 as the desired object was achieved.

2) An estimate for special repairs to the groynes in front of the Sayanna channel head sluice amounting to Rs. 74,000/- was sanctioned in 1968-69. The work was started in May 1969 and it is in progress.

3) An estimate for the work of construction of masonry groyne from O/O/ to O/2 plus 330 of Sekharapalli channel has been prepared for Rs. 98,000/- and the same was returned to Asst, Engineer Parvathipuram for attending to certain remarks.

	1968-69.	1969-70
(c) 1) Providing rough stone groyne on left flank of River Vamsadhara-	Rs. 84,705-33	Rs. 48,540-22

2) SR and extension of rough stone groyne in river Vamsadhara to divert water to Bhairi channel.	Rs.	—	Rs. 24,155-40
3) SR to the groyne in front of Sayanna channel head sluice.	Rs.	—	Rs. 4,640-00

(*d*) & (*e*) The work on the Sayanna channel will be completed before 1969-70.

The work regarding special repairs and extension of rough stone groyne in River Vamsadhara was done to the extent necessary and stopped as the desired object was achived

The work of construction of groynes from O/O to O/2 plus 330 of SEKHARAPALLI channel will be taken up after technical sanction is accorded.

శ్రీ ఎం. బి. పరాంకుశం:— 1968 వ సంవత్సరంలో ఈ గ్రాయనును వంశధార నది బైర ఛానలు దగ్గర కట్టడానికి నిర్ణయించారు. అది అసంపూర్ణంగా ఉంటిపోయింది. శేఖరపల్లి చానల్ దగ్గర గ్రాయను కట్టడానికి 68 నుంచి 70 వరకు ఇంజనీరు దగ్గర ఉందని చెబుతున్నారు. పని ప్రారంభం కాలేదు. ఈ విధముగా ప్రారంభించి కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టి కూడా అసంపూర్ణంగా ఉండడం చాలా అసందర్భంగా ఉంది. ఇప్పుడయినా యీ పని త్వరగా పూర్తి చేస్తారా?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి:—బైర చానలు దగ్గర శాంక్షను చేయడం జరిగింది. పనికూడా కొంత జరిగింది. ఎందుకు పూర్తి చేయలేదంటే ఏ ఉద్దేశ్యముతో దీనిని కడుతున్నారో

అ ఉద్దేశ్యము ఈ గ్రాయిను కట్టినంతవరకు సరిపోయింది. దానివల్ల వచ్చే నీరు కావలసినంత వచ్చిందని ఎస్. ఇ. గారు పోయి చూసిన తరువాత ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు, శేఖర పల్లి ఛానల్ విషయంలో ఎస్టిమేట్సులో లోపాలు ఉన్నందువల్ల అసిస్టెంటు ఇంజనీరుకు తిరిగి పంపడం అయింది. వీలైనంత త్వరగా చేస్తాము.

CLUSTER OF ELECTRIFYING VILLAGES IN ANDHRA PRADESH

776—

* 1283 Q.— Sri Poola Subbaiah :— Will the hon. Minister for Power be pleased to state :

What are the taluks in the State that are recommended under the scheme "cluster of electrifying villages" in Andhra Pradesh during 1970-71 ?

The Minister for Power (Sri V. Krishnamurthy Naidu) :— 18 clusters schemes in respect of the following taluks have so far been forwarded to the Rural Electrification (Private) Limited, New Delhi for sanction of loan assistance.

TALUQ	DISTRICT
1. Bobbili Palkonda Srikakulam	Srikakakulam
2. Chodavaram	Visakhapatnam
3. Parvathipuram and Yellavaram	East Godavari
4. Chinthalapudi	West Godavari
5. Nandigama, Vijayawada, Tiruvuru and Nuzvidu	Krishna
6. Palanadu and Vinukonda	Guntur
7. Ongole Addanki	Ongole
8. Venkatagiri	Nellore
9. Puttur	Chittoor
10. Pulivendla	Cuddapah
11. Pathikonda	Kurnool
12. Kadiri	Anantapur
13. Jangaon	Warangal
14. Ibrahimpatnam	Hyderabad
15. Chinnur	Adilabad
16. Madhira	Khammam
17. Kalavakurthi	Mahaboobnagar
18. Bonghir	Nalgonda

శ్రీ పి. సుబ్బయ్య:— మంత్రిగారు చదివినవి కేంద్రం అమోదం పొంది వచ్చినవా లేకపోతే ఎప్పుడు వస్తాయి?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— ఇప్పటికి నాలుగు వచ్చాయి. నాలుగింటికి స్టేటు గవర్నమెంటు బాండ్ వ్రాయవలసివుంది. స్టేటు గవర్నమెంటు, బోర్డు బాండ్ ఇచ్చిన తరువాత ఫండ్స్ రిలీజ్ అవుతాయి. ఎగ్జిక్యూషన్‌లోకి వస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— విన్న విద్యుచ్ఛక్తి గ్రామాలకు ఇవ్వటంలో ఏ బేసిస్ మీద ప్రైయారిటి ఇస్తున్నారు అని అడిగితే మంత్రిగారు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఎక్కడ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ వున్నాయో, యెక్కడ తక్కువ గ్రామాలు కవర్ అయిన తాలూకాలు ఉన్నాయో, ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఉన్నదో అటువంటి ప్రాంతాలలో ప్రైయారిటి ఇస్తున్నామని చెప్పారు. కాని ఈ లిస్ట్ చూస్తే ఇదివరకే ఎక్కువ గ్రామాలు కవర్ అయిన భువనగిరి తాలూకాను ప్రపోజ్ చేయడానికి కారణం యేమిటి? యే బేసిస్ మీద ప్రపోజ్ చేశారు?

శ్రీ కృష్ణమూర్తినాయుడు:— నాల్గవ ప్రణాళికలో 50 కోట్ల రూపాయల మేరకు ఈ స్కీమ్సు తయారుచేయడం జరుగుతున్నది. ఇప్పటికి 10 కోట్ల వరకు స్కీమ్సు

తయారుచేయడం జరిగింది. ఇంకా కొన్ని స్కీమ్సు ఫార్ములేట్ అవుతున్నాయి. మొత్తం అంతా కవర్ చేయటానికి నాల్గవ ప్రణాళికలో 50 కోట్ల రూపాయలతో స్కీము ఉంది.

శ్రీ ఆర్. మహానంద:— గవర్నమెంటు ఈ స్కీమ్సు రికమెండ్ చేసేటప్పుడు కొన్ని బేసిస్ ఉండాలికదా, మోట బావులు ఉండాలని, బ్యాక్‌వర్డ్ ఏరియాగా ఉండాలని, డ్రాట్ ఏఫెక్టెడ్ ఏరియా అయి ఉండాలని ఇలా గవర్నమెంటు డ్రాట్ ఏఫెక్టెడ్ ఏరియాస్‌గా 72 తాలూకాలను ప్రకటించి వున్నది. కాని అలా కాక ఎక్కువ గ్రామాలు కవర్ అయిన తాలూకాలకు ఇస్తున్నారు. అవి రికమెండ్ చేయడానికి ఏమి ఉంది?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— దానికి క్రైటీరియా వుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన క్రైటీరియా ప్రకారం స్కీమ్సు తయారు చేయడం జరిగింది. ఆ క్రైటీరియా ఏమిటో చదువుతాను.

CLASSIFICATION OF AREAS :

The schemes are classified as (i) Schemes relating to Back-ward areas (ii) Schemes relating to other than back-ward areas. This will be without prejudice to the Corporation introduring one or more categories later on. Among others, they will be taken into consideration in deciding the classification of a given area.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— ప్రెయారిటీ ఇచ్చేటప్పుడు కరువుకుగురి అయిన ప్రాంతాలకు, బ్యాక్‌వర్డ్ ఏరియాలకు ఇస్తామన్నారు కాని యెక్కువ గ్రామాలు కవర్ అయిన తాలూకాలకు ఇవ్వడానికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— అన్నీ కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం జరుగుతుంది. మీరు చెప్పేవి ఏమైనా వుంటే అవి కూడా పంపడం జరుగుతుంది. మనం పంపితే కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేసి పంపుతుంది.

శ్రీ పి. హెచ్. వెంగయ్య:— ఒక్కొక్క జిల్లాకు 3,4 కోట్లు ఇచ్చారు. కొన్ని జిల్లాలలో ఒక్క తాలూకాయే తీసుకున్నారు. కర్నూలు జిల్లాలో ఇంతకుముందు మార్కాపురం, పత్తికొండ చేర్చి ఇప్పుడు మంత్రిగారు చదవడంలో మార్కాపురం వదలి వేశారు; యెందుకు వదిలివేశారో చెబుతారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:— వదిలివేయడము కాదు, ముందు పంపిన స్కీమ్సు రిటరన్ చేశారు. క్రైటీరియా ఫిక్స్ చేసి, ఎగ్జామిన్ చేసి శాంక్షన్ చేసి పంపిస్తున్నారు. ఇంకా పంపవలసినవి ఉన్నాయి.

EXPENDITURE ON GENERATING STATIONS IN THE STATE

777—

* 351 (1693) Q.— Dr. T. V. S. Chalapathi Rao :— Will the Hon. Minister for Power be pleased to state :

